క్లుప్తంగా

కాంగ్రెస్ పట్టణ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ కమిటీని బుధవారం పట్టణ కేంద్రంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బందారపు భిక్షపతి గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుండు నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల గణేష్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా మొలుగు నర్సింహ, ఎస్‌డీ. మహిముద్, మిరియాల సాయిలు, ముక్కెర్ల వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ సలాం, యువజన అధ్యక్షుడిగా బందారి హరిప్రసాద్, కార్యదర్శిగా గుండ్లపల్లి ముత్యాలు, బిట్టు కిశోర్‌లను నియమించారు. నూతన కమిటీ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జోడో యాత్ర ఇన్‌చార్జ్ కాటం ప్రదీప్‌గౌడ్, అండెం సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

రామన్నపేట : యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ వి.ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, కల్లూరి నాగేష్, బల్గూరి అంజయ్య, వేముల సైదులు, బోళ్ల వెంకన్న, దోమలపల్లి నర్సింహ పాల్గొన్నారు.

నేడు మాతం ప్రదర్శన

భువనగిరి : భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో గురువారం మాతం ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహ్మద్ ప్రవక్త అల్లుడు ఇమాం హజ్రత్ అలీ సహదత్ వర్ధంతి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు ఖాజీ మొహల్లాలోని బీబీకా అలం పీర్ల చావడి నుంచి షియా మసీదు వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

వరిలో వెదజల్లే పద్ధతే మేలు

తుర్కపల్లి: వరిసాగులో వెదజల్లే పద్ధతే మేలు అని ఏఈఓ ఉమారాణి తెలిపారు. మండలంలోని వాసాలమర్రి గ్రామ రైతులకు వెదజల్లే పద్ధతిపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెదజల్లె పద్ధతిలో ఎకరానికి రూ.4 నుంచి రూ.5 వేలను ఆదా చేయవచ్చునన్నారు. నారు పెంపకం లేనందు వల్ల పంట కాలం ఏడు నుంచి పదిరోజుల తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాగుల రామచంద్రం, నర్సింహులు పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

బొమ్మలరామారం : కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రంగపురం స్వామి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మైలారం జంగయ్య, ఊట్ల రమేష్, మైలారం సుదర్శన్, మైసయ్య, తొంట సత్యనారాయణ, శ్రీరాములు, సల్ల యాదగిరి, ఆశయ్య, నవీన్, పోచయ్య, నర్సింహ, స్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహర్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరచారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నిరుద్యోగులు, విద్యార్థులకు వైఎస్సార్‌టీపీ అండగా ఉంటుదన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల రూ. 3,016 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యార నరేష్, సాయి నివాస్, రాకేష్, ముజాహిద్, జకి, వసీం ఉన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం

చౌటుప్పల్ : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఏపీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్త వబనగిరి శాంతిరాజ్ బాపట్ల నుంచి హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం పట్టణ కేంద్రానికి చేరుకుంది. స్థానిక జనసేన పార్టీ నాయకులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పర్నె శివారెడ్డి, తొర్పునూరి లింగస్వామి, లింగస్వామి, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, రిజ్వాన్, రాజు, లింగస్వామి, వెంకటేష్, జీవన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ప్రభుత్వ ఉద్యోగులు

- ఆదర్శంగా నిలుస్తున్న దత్తప్పగూడెం ఎంప్లాయీస్ క్లబ్
- దశాబ్దకాలంగా విద్యారంగంలో సేవలు



విద్యార్థులకు బహూకరించిన భోజనం ప్లేట్లు



విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న ఎంప్లాయీస్ క్లబ్ సభ్యులు

మోత్కూరు : ఓ వైపు ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తూనే మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు ప్రభుత్వ ఉద్యోగులు. 2010లో మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం ఎంప్లాయీస్ క్లబ్ 45 మంది ఉద్యోగులతో ఏర్పడి ప్రస్తుతం 65 మందితో కొనసాగుతుంది. వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు క్లబ్‌లో సభ్యులుగా ఉన్నారు. గ్రామంలో చదువుకుంటున్న యువతీ యువకులకు, అదేవిధంగా ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు తోడ్పాటును అందించడమే లక్ష్యంగా ఎంప్లాయీస్ క్లబ్ పనిచేస్తుంది. గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకొని 2010లో గ్రంథాలయం ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షల పుస్తకాలు, వివిధ రకాల పుస్తకాలు దాతల ద్వారా సేకరించి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచారు. మొదట క్లబ్ సభ్యుల సహకారంతో రూ.40 వేల విరాళాలు సేకరించి 20 డెస్క్ బెంచీలు ప్రాథమిక పాఠశాలకు బహూకరించారు. పాఠశాల గోడలకు జాతీయ నాయకుల చిత్రాలను పెయింటింగ్ వేయించారు. 2018లో దత్తప్పగూడెం ఎంప్లాయీస్ క్లబ్ లోగోతో కూడిన నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏడాది నగదు పారితోషికాలను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నారు. 2023 ఫిబ్రవరిలో వంద మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు బహూకరించారు. 2018లో రూ.45 వేల విలువైన నోట్‌బుక్స్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని 170 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. వేసవిలో యేటా చలివేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామ ప్రజల, ప్రయాణికుల దాహాన్ని తీరుస్తున్నారు. ప్రతి యేటా సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తూ మహిళలను ప్రోత్సహిస్తున్నారు. ఎంప్లాయీస్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నాం



ప్రధానంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడమే మా క్లబ్ ప్రధాన లక్ష్యం. పేద విద్యార్థులను ఆదుకోవడం, మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేయడం, చదువుకున్న యువతకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ గ్రంథాలయంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాం.

– వల్లపు భిక్షం, ఎంప్లాయీస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, దత్తప్పగూడెం

గ్రంథాలయం ఏర్పాటుకు కృషి



గ్రామంలో గ్రంథాలయం భవనం ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. దాతల సహకారంతో విరాళాలు వసూలు చేసి శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణం కోసం ప్రయత్నిస్తున్నాం. దీంతో పోటీ పరీక్షలు రాసే యువతకు ఎంతో ఉపయోగపడుతుంది.

– తొంట కృష్ణ, ఎంప్లాయీస్ క్లబ్ అధ్యక్షుడు, దత్తప్పగూడెం

మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



9వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ రూపురేఖలు మార్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 9వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో బుధవారం ఆయన పర్యటించారు. పలువురు కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పరిధిలో ఇప్పటికే రూ. 20కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి రూ. 50కోట్ల నిధులు మంజూరు చేయనున్నారని తెలిపారు. ఉప ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో, గ్రంథాలయ చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ఊడుగు మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, సుర్కంటి నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శ్రీరాములు, అరుణ్‌కుమార్, బాలకృష్ణ, దేవ రాజు, పరమేష్ ఉన్నారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం భవనం ప్రారంభం

మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో నూతనంగా నిర్మించిన మత్స్యపారిశ్రామిక సహకార సంఘం భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, సైదులుగౌడ్, పాశం కృష్ణ, రఘుపతి, రమేష్ ఉన్నారు.

కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలని వినతి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు నల్లమాస సుమవెంకటేశ్వర్లు, ఊదరి లక్ష్మిసతీస్, జనగాం కవితానర్సింహాచారి, ఉదయగిరి విజయ్‌కుమార్, బొర్ర రాకేష్, రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) అఖిల భారత 7వ మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 16, 17,18 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించనున్న మహా సభలను జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా పద్మసుదర్శన్, ఉపాధ్యక్షుడిగా మాటూరి లాలయ్య, ప్రధాన కార్యదర్శిగా రేగు శ్రీశైలం, కోశాధికారిగా కొంగి సాయిరాంలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మైసయ్య, నర్సింహులు, రమేష్, కనకయ్య, రంగ కనకయ్య, సిద్దులు, రామ్‌చంద్రు, మైసయ్య, సత్యనారాయణ, మల్లేషం, వెంకటేష్, కుమార్, చందు, నాగరాజు, కృష్ణ, నగేష్, అంజయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో దశల వారీగా అభివృద్ధి పనులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు

భువనగిరిటౌన్ : ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పట్టణంలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ ఎనబొయిన ఆంజనేయులు అన్నారు. బుధవారం భువనగిరి మున్సిపాలిటీ సమవేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో పరిధిలోని అన్నివార్డులకు ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తున్నారు. కౌన్సిలర్లు దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కరించడంతో పాటు వార్డుల పర్యటనలో గుర్తించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం నిర్వహించే సమయంలో ఎజెండా అంశంలో పట్టణ అభివృద్ధికి నిధులతో పాటు, సమస్యలు పరిష్కారం కోసం పలు తీర్మాణాలు పెట్టాలన్నారు. మున్సిపాలిటీలో కుక్కల, కోతుల బేడల తీవ్రంగా ఉందని వాటి బెడదను అరికట్టాలన్నారు. ప్రభుత్వం కుక్కల నియంత్రణ కోసం మార్గదర్శకాలు జారీ చేసిన మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో చిన్నారులు కుక్కకాటు గురవుతున్నారన్నారు. కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, సంరక్షణ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించిన పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అనంతరం ఏజెండాలో పొందుపర్చిన 54 అంశాలపై చర్చించారు. పట్టణంలోని కాలిపోయిన మోటర్ మరమ్మతులకు సంబంధించిన అంశంపై వాయిదా వేసి మిగతా 53 అంశాలను ఏకగ్రీవంగా అమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం



వలిగొండ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేష్

రామన్నపేట : రాష్ట్రంలో అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుత్తా నర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం నిధానపల్లిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్వినికుమార్, క్యాంప్‌అధికారి చాందస్వి, సూపర్‌వైజర్ వాణిశ్రీ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ : ప్రతిఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని గోకారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ తుర్కపెల్లి మాధవి సురేందర్, స్వామి, సత్యవతి, మైసమ్మ, బాబు, భార్గవి, నారాయణ పాల్గొన్నారు.

చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, తొర్రూర్ చౌరస్తాలో, మండలంలోని అరూర్‌లో కసిరబోయిన లింగయ్య సహకారంతో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, నాయకులు వాకిటి అనంతరెడ్డి,గరిసే రవి, బాతరాజు బాల్ నర్సింహ, సురేష్, సుధాకర్, రాజు, కంకల కిష్టయ్య, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రజా భారతి సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు సూరోజు తిరుపతయ్య శత జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, యాదలక్ష్మి దంపతుల సహకారంతో బుధవారం ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, ప్రజా భారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, బుజిలాపురం మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, గుండగోని రామచంద్రు గౌడ్, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, బయ్యని రాజు, బస్ స్టేషన్ కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఇంటింటికీ సీపీఐ'ను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, గుండ్ల లక్ష్మయ్య, పుట్ట రమేష్, బస్వయ్య, సత్తయ్య, జహంగీర్, చిక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



మోటకొండూర్ : వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

మోటకొండూర్: తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేయకుంటే ఈ నెల 28న నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీలుగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీఓ కిశన్, పంచాయతీ కార్యదర్శులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తమను రెగ్యులర్ చేయాలని పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశోక్. ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మహేందర్, మల్లేష్, శ్రీకాంత్, సర్వర్ నాయక్, ఇందిర, శ్రీలత, మీనా, రాహుల్, స్వప్న, కనకరాజు, రామకృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొనాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

రామన్నపేట : వివిధ డిమాండ్ల సాధనకోసం ఈ నెల 17నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెలో విద్యుత్ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకుడు గంగుల సోమేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం రామన్నపేటలో స్థానిక ఉద్యోగులతో కలిసి సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్తబత్తిని శ్రీనివాస్, ఎంఎ మోసిన్, బాలగోని మత్స్యగిరి, పగడాల వేణు, బాలనర్సింహ, గంగాపురం శ్రీనివాస్, రవిందర్‌రెడ్డి, మోటె యాదగిరి, ఎండీ చాంద్, శ్రీకాంత్, కొమ్ము సైదులు, నాగమణి, సువర్ణ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్‌నారాయణపురం : కస్తూరిబా గాంధీ బాలికల గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి కేజీబీవీ ప్రత్యేకాధికారి ఎం.శివరంజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో-40, 7వ తరగతిలో-4, 8వ తరగతిలో- 3, 9వ తరగతిలో-13, 10వ తరగతిలో-15చొప్పున సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తుదారులు నేరుగా పాఠశాలకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

16న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌స్కూల్‌లో 6, 7, 8, 9, 10వ తరగతుల ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 16న ప్రవేశపరీక్ష ఉంటుందని పాఠశాల ప్రిన్సిపల్ నరేశ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన జడల సత్యనారాయణ, మాడుగుల శ్రీనివాస్‌లు ఇటీవల మృతి చెందారు. డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబానికి రూ. 20 వేలు, శ్రీనివాస్ కుటుంబానికి రూ. 10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, పాశం శివానంద్, వెంకటేష్, ఎల్లారెడ్డి, బాలనర్సింహ, దేవేందర్, బాలరాజు తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని అక్కంపెల్లికి చెందిన బుంగమట్ల భావన ఇటీవల మృతి చెందింది. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు బుధవారం వేర్వేరుగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎం పీపీ నూతి రమేష్, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, బొల్లా శ్రీనివాస్, బాల్ నర్సింహ, గరిసే రవి, పల్లెర్ల సుధాకర్, కిష్టయ్య పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలకేంద్రానికి చెందిన గన్నెబోయిన నర్సింహ మంగళవారం బుధవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

ప్రభుత్వ భూములు కాపాడాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని గాంధీనగర్‌లో సర్వే నంబర్- 2లో గల ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గాంధీనగర్ వద్ద ఉన్న పెద్ద డ్రెయినేజీ నిర్మాణం కోసం పక్కన ఉన్న కోట గడ్డ సర్వే నంబర్-2 లో గల స్థలాన్ని చదును చేస్తున్నారన్నారు. ఆ స్థలానికి హద్దులను నిర్మించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్ పచ్చర్ల హేమలత జగన్, చల్లగురుల రఘుబాబు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించాలి

తుర్కపల్లి: మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, సర్పంచ్ పడాల వనితాశ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ బుధవారం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం వద్ద ఆందోళన చేశారు. అనంతరం పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోసియేషన్ నూతన భవనంలో గురువారం టీఎస్‌ఆర్టీసీ బస్ భవన్, టై అండ్‌డై అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులను పంపిణీ చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక దంపులు సీజ్

వలిగొండ : మండలంలోని చిత్తాపురం సమీపంలోని మూసీ పరివాహక ప్రాంతంలో డంప్ చేసిన 22 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసుకున్నట్లు ఆర్ఐ మనోహర్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

యాదగిరిగుట్ట రూరల్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నారం ప్రభాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

బత్తిని విక్రమ్ కుటుంబాన్ని ఆదుకుంటాం



మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు బత్తిని విక్రమ్ కుటుంబాన్ని ఆదుకుంటామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పల్లెపహడ్ గ్రామంలో బత్తిని విక్రమ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విక్రమ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, విజిలెన్స్ కమిటీ సభ్యులు కాలె మల్లేశం, రైతు సమితి జిల్లా సభ్యుడు బీసు ధనలక్ష్మి, కోరె భిక్షపతి, మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కాంబోజు భాను, సోలిపురం అరుణ తదితరులు పాల్గొన్నారు.


కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి న్యాయం చేయాలి

భువనగిరిటౌన్ : కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ మాట్లాడుతూ.. కుక్కల నివారణకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ధర్నాకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, బీజేపీ కౌన్సిలర్లు మద్దతు తెలి పారు.

యాసిన్‌కు పరామర్శ

కుక్కల దాడిలో గాయపడిన యాసిన్ ను బుధవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డిలు యాసిన్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ హైస్కూల్‌లో బుధవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీణఅనిల్‌కుమార్ రెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మగాని వెంకటయ్యకు నివాళి

చౌటుప్పల్ : సీపీఐ నాయకుడు బొమ్మగాని వెంకటయ్య మృతదేహాన్ని బుధవారం సూ ర్యాపేటకు తరలిస్తున్న క్రమంలో స్థానిక నా య కులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, నాగభూషణం, జంగయ్య, రాములు గం, వెంకటేశ్, నర్సింహ, భిక్షపతి, రవి ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

ఆలేరురూరల్ : సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ఇద్రీస్ అలీ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారినపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శీలం సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

బీబీనగర్: రంజాన్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ముస్లింలకు బుధవారం ప్రభుత్వం తరపున తహసీల్దార్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ఉప సర్పంచ్ దస్తగిరి, ఎస్ఐ సైదులు,తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న తహసీల్దార్, ఎస్ఐ